పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 బుధవారం 03-06-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం



- క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!
- హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'
- తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారన్న పొన్నం
- హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న

హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, - మిగతా 2 లో

# నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం

- కొమురంభీమ్ జిల్లాలో సీఎం పర్యటన
- కౌతారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశంలో పాల్గొన్న సీఎం
- రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరణ




నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికతను తీసుకువస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొమురంభీమ్ అసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి

## పవన్ కల్యాణ్‌కు తెలంగాణతో ఏం పని?



- పక్క రాష్ట్ర నేతలు తెలంగాణపై ద్వేషాన్ని వ్యాప్తి చేస్తే ఊరుకోబోమన్న అనిరుధ్ రెడ్డి
- ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులు వేధింపులకు గురవుతున్నారని ఆవేదన
- బీఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్న

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి - మిగతా 2 లో

## చాట్‌జీపీటీ, జెమినీ సాయంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు?


- ఏఐ సాయంతో హిబ్రూ భాషలో ఫిషింగ్ మెసేజ్‌లు
- ఫీ-35 యుద్ధ విమానాల సమాచారం కోసం జెమినీ వాడకం
- క్షిపణులు, డ్రోన్ల నావిగేషన్ సిస్టమ్‌లో ఏఐ సాంకేతికత
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ ఏఐ వీడియోలు
- యూఏఈ, బహ్రెయిన్‌లో అమెజాన్ క్లౌడ్ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు



అమెరికా ఆంక్షలతో సతమతమవుతున్న ఇరాన్.. పశ్చిమ దేశాల సాంకేతికతనే ఆయుధంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి ఇరాన్ హ్యాకర్లు ఓపెన్ ఏఐకి చెందిన 'చాట్‌జీపీటీ', గూగుల్‌కు చెందిన 'జెమినీ' వంటి ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడళ్లను వాడుకుంటున్నట్లు 'ఫైనాన్షియల్ టైమ్స్' నివేదిక సంచలన విషయాలను బయటపెట్టింది. వీటి - మిగతా 2 లో

## ఇరాన్ రాడార్లు డ్రోన్ కంట్రోల్ వ్యవస్థపై అమెరికా భీకరదాడులు

- కువైట్ గగనతలంలోకి వచ్చిన క్షిపణులను అడ్డుకున్న ఎయిర్ డిఫెన్స్
- ఇరు దేశాల దాడులతో 2 శాతం పెరిగిన చమురు ధరలు
- భూగర్భ క్షిపణి టన్నెళ్లను వేగంగా పునరుద్ధరిస్తున్న ఇరాన్



మధ్యప్రాచ్యంలో కాల్పుల విరమణ పొడిగింపు కోసం దౌత్య ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేడెక్కాయి. అమెరికా, ఇరాన్ బలగాలు గత వారాంతంలో డ్రోన్లు, క్షిపణులతో పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఇరాన్ దూకుడుకు ప్రతిగా 'ఆత్మరక్షణ దాడులు' - మిగతా 2 లో

## స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం



- ఘజియాబాద్ హత్య ఘటనపై స్పందించిన సీఎం యోగి
- స్నేహం ముసుగులో నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరిక
- మోటార్‌సైకిల్ వివాదంలో సూర్య చౌహాన్ అనే యువకుడి హత్య
- నిందితులు, మృతుడు స్నేహితులని పోలీసుల వెల్లడి

స్నేహం లేదా మరే ఇతర వ్యక్తిగత సంబంధాల ముసుగులో జరిగే నేరాలను రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2 లో

# తమిళనాడులో పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్యే

- తమిళనాడులో రాజకీయ పోరు ఇక డీఎంకే, టీవీకే మధ్య మాత్రమేనని స్పష్టీకరణ
- తనది ప్రజలందరి ప్రభుత్వమని, రాష్ట్ర హక్కుల విషయంలో రాజీపడబోనని హామీ
- హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండిస్తూ, ప్రత్యర్థులపై విమర్శలు
- తాను ముఖ్యమంత్రిని కాదని, ప్రజలకు మొదటి సేవకుడినని వ్యాఖ్య
- తన వస్త్రధారణపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టిన విజయ్




తమిళనాడులో రాజకీయ పోరు ఇకపై టీవీకే, డీఎంకే మధ్య మాత్రమేనని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత సోమవారం తొలిసారిగా

## పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం



- పశ్చిమాసియా స్థిరత్వంలో భారత్‌ది కీలక పాత్రన్న ఇజ్రాయెల్ రాయబారి
- భారత్ ఆర్థిక వృద్ధి ద్వారా ఈ ప్రాంతానికి ట్రిలియన్ డాలర్ల లబ్ధి
- భారతీయుల్లో ఇజ్రాయెల్ పట్ల 'క్రేజీ లవ్' ఉందన్న ప్రధాని నెతన్యాహు

భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి భారతదేశం అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ అభిప్రాయపడ్డారు. వేగంగా ఎదుగుతున్న - మిగతా 2 లో

## జనసేన సభకు అనుమతి నిరాకరణ

కారణాలు వెల్లడించిన డీసీపీ



- హైదరాబాద్‌లో జనసేన సభకు పోలీసుల అనుమతి నిరాకరణ
- శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని డీసీపీ వెల్లడి
- ఏపీ నేతల వ్యాఖ్యలతో రాష్ట్రంలో ఉద్రిక్తతలు ఉన్నాయని స్పష్టీకరణ
- పార్కింగ్ సదుపాయం లేకపోవడం కూడా ఒక కారణమని వెల్లడి

జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి - మిగతా 2 లో

## ప్రపంచ పటంలో ఏపీమా విజయం వెనుక మూడు కారణాలు



- ముంబైలో బ్యాంక్ ఆఫ్ అమెరికా సదస్సులో పాల్గొన్న మంత్రి లోకేష్
- సమర్థ నాయకత్వం, వేగవంతమైన పాలనే ఏపీ ప్రగతికి కారణమన్న మంత్రి
- డేటా సెంటర్లపై అపోహలు వీడాలి.. ఏఐలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం
- మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి.. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

2028 నాటికి అమరావతి ప్రభుత్వ కోర్ నిర్మాణం పూర్తి చేస్తాం సమర్థవంతమైన నాయకత్వం, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ - మిగతా 2 లో

# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

తుని సభలో చంద్రబాబు ఫైర్

- తుని నియోజకవర్గంలో పేదల సేవలో సభ
- వైసీపీని ఏకిపారేసిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు
- నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తేనని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.65,887 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడి




కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# జనసేన సభకు అనుమతి నిరాకరణ..

మొదటిపేజీ తరువాయి – నిరాకరించారు. శేరిలింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సమావేశం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడం లేదని డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల సమస్యలు, పార్కింగ్ సదుపాయం లేకపోవడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. డీసీపీ మీడియాతో మాట్లాడుతూ.. జనసేన ప్రధాన కార్యదర్శి తమను కలిసి సభకు అనుమతి కోరారని తెలిపారు. ఈ సమావేశానికి సుమారు 2,000 మంది కార్యకర్తలు వస్తారని దరఖాస్తులో పేర్కొన్నారని చెప్పారు. అయితే, ఇటీవల ఏపీ నేతలు చేసిన కొన్ని వ్యాఖ్యల కారణంగా తెలంగాణలో ఉద్రిక్త వాతావరణం నెలకొందని తెలిపారు. ముఖ్యంగా ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై ఆంధ్రప్రదేశ్‌లో కేసులు నమోదు కావడంతో ఇక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సభ నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చెలరేగే ప్రమాదం ఉందని అన్నారు. దీంతో పాటు, సభకు వచ్చే రెండు వేల మందికి సరిపడా పార్కింగ్ సౌకర్యం లేదని కూడా తెలిపారు. జనసేన నేతలు పార్కింగ్ కోసం ఎఫ్‌సీఐకి చెందిన భూమిని ఉపయోగించుకోవాలని భావించినా, ఆ భూమిపై కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించామని... ఈ కారణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతలకు విఘాతం కలగకూడదనే ఉద్దేశంతో సభకు అనుమతి నిరాకరించినట్లు డీసీపీ స్పష్టం చేశారు.

# హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం

మొదటిపేజీ తరువాయి – బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

# పవన్ కల్యాణ్‌కు తెలంగాణతో ఏం పని?

మొదటిపేజీ తరువాయి – తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన... అసలు పవన్ కల్యాణ్‌కు తెలంగాణతో ఏం పని? అంటూ సూటిగా ప్రశ్నించారు. ఇటీవల పవన్ కల్యాణ్ తెలంగాణను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, రాజకీయ కార్యకలాపాలను కాంగ్రెస్ నేత తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా రాజకీయ పార్టీలు పెట్టుకునే, నడుపుకునే హక్కు ఉంటుందని అంగీకరిస్తూనే... పక్క రాష్ట్రాల నాయకులు వచ్చి తెలంగాణపై ద్వేషాన్ని, ప్రతికూలతను వ్యాప్తి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య ఇంకా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల విభజన అంశాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రధానంగా ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా పనిచేస్తున్న తెలంగాణ ప్రాంత ఉద్యోగులు తీవ్ర వివక్షకు, వేధింపులకు గురవుతున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. అదే సమయంలో తెలంగాణలో ఉన్న ఆంధ్ర ఉద్యోగులు మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నత స్థానాల్లో సౌకర్యవంతంగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. విభజన సమస్యల వల్ల ఏపీలో చిక్కుకుపోయిన తెలంగాణ ఉద్యోగులందరినీ తక్షణమే వెనక్కి రప్పించేలా తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నాయకులు నిరంతరం తెలంగాణను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉంటుందో సమాధానం చెప్పాలని అనిరుధ్ రెడ్డి నిలదీశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారు నోరు మెదపడం లేదని విమర్శించారు.

# నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం

మొదటిపేజీ తరువాయి – ఈరోజు పర్యటించారు. కోఠారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారందరూ ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇళ్లను ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో రాష్ట్రం మొత్తంలో ప్రారంభించే ఇళ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇళ్లను ప్రారంభిస్తామని అన్నారు.

# స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం

మొదటిపేజీ తరువాయి – ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. ఘజియాబాద్‌లో ఇటీవల జరిగిన సూర్య చౌహాన్ హత్య ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఘజియాబాద్‌లో జరిగిన ఘటన సమాజానికి ఆందోళన కలిగించే విషయమని యోగి అన్నారు. స్నేహితుడిలా నటిస్తూ ఒక వ్యక్తి ప్రాణాలు తీయడం కేవలం నేరమే కాదు, అది పెద్ద ద్రోహమని అన్నారు. ఇలాంటి కేసుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. దోషులకు ఎలాంటి ఉపశమనం లభించదని ఆయన అన్నారు. తప్పుడు మార్గాల్లో వెళుతున్న పిల్లలను సక్రమమార్గంలో మళ్లించలేని తల్లిదండ్రులు పెద్ద తప్పు చేస్తున్నట్లే అన్నారు.

### ఏం జరిగింది?

బక్రీద్ రోజున సూర్య చౌహాన్ (19) హత్యకు గురైన విషయం తెలిసిందే. బైక్ నడిపే విషయంలో తగాదా తలెత్తడంతో స్నేహితులే అతడిని హత్య చేశారని పోలీసులు తెలిపారు. ఘజియాబాద్‌లోని ఖోడా ప్రాంతంలోని నవనీత్ విహార్ కాలనీలో ఈ దారుణం చోటుచేసుకుంది. మే 28న స్థానికంగా నివసించే సూర్య చౌహాన్‌పై కొందరు కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని మొదట స్థానిక ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం నోయిడాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సూర్య ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మోటార్‌సైకిల్ నడిపే విషయంలో మొదలైన చిన్న వివాదం పెద్దదిగా మారి, హింసాత్మక ఘర్షణకు దారితీసిందని, ఈ క్రమంలోనే సూర్య చౌహాన్‌పై కత్తితో దాడి చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అసద్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మిగిలిన వారిని పోలీసులు అంతకుముందే అరెస్టు చేశారు.

### తమిళనాడులో పోరు

# ఇక డీఎంకే, టీవీకే మధ్యే

మొదటిపేజీ తరువాయి – నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కుటుంబ రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడారని ఆయన వ్యాఖ్యానించారు. తన పాలన ప్రజలందరి కోసం ఉంటుందని, రాష్ట్ర హక్కులు, లౌకికవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోమని హామీ ఇచ్చారు. "రాజకీయంగా చెబుతున్నా, ఇప్పుడు పోటీ కేవలం రెండు పార్టీల మధ్యే. ఒకటి డీఎంకే, మరొకటి టీవీకే. మధ్యలో ఇంకెవరికీ పాత్ర లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. తమ పార్టీపై వస్తున్న హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను ఖండించిన విజయ్, అధికారం కోల్పోయిన డీఎంకే, అన్నాడీఎంకేలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "ఇన్నేళ్లుగా మిమ్మల్ని మోసం చేస్తున్న వారిని కాదని, మీ కోసం పనిచేయడానికి వచ్చిన మీ విజయ్‌ను, మీ అన్నను, మీ తమ్ముడిని ముఖ్యమంత్రిగా కాదు, మీ మొదటి సేవకుడిగా ఎన్నుకున్నారు" అని అన్నారు. తాను అధికారంలోకి వచ్చి కొద్ది వారాలే అయినా, ఆరు నెలలు మౌనంగా ఉంటామని చెప్పిన వాళ్లు ఆరు రోజులు కూడా ఆగలేకపోయారని విమర్శించారు. చివరగా, తాను సూట్ ధరించడంపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, సూట్ ఎందుకు వేసుకోకూడదని ప్రశ్నించారు.

# ప్రపంచ పటంలో ఏపీమా విజయం వెనుక మూడు కారణాలు

మొదటిపేజీ తరువాయి – పటంలో నిలబెట్టాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ముంబైలో సోమవారం నిర్వహించిన '2026 ఇండియా కాన్ఫరెన్స్'లో ఆయన పాల్గొన్నారు. 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు' అనే పేరుతో జరిగిన ఈ సదస్సులో భాగంగా "భారతదేశాన్ని భవిష్యత్తుకు సిద్ధం చేయడం – ఆంధ్రప్రదేశ్ అనుభవం" అనే అంశంపై నిర్వహించిన ఫైర్‌సైడ్ చాట్‌లో లోకేష్ ప్రసంగించారు. కంట్రీ ఎగ్జిక్యూటివ్ విక్రమ్ సాహు సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో లోకేష్, రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.

### ప్రగతికి మూడు మూలస్తంభాలు

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని లోకేష్ వివరించారు. "మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సమర్థ నాయకత్వం. నగరాలను నిర్మించడంలో, పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను అభివృద్ధి చేయడంలో ఆయనకు ఆయనే సాటి. ఒకప్పుడు సైబరాబాద్‌తో నిరూపించిన ఆయన, ఇప్పుడు అదే దార్శనికతతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు" అని పేర్కొన్నారు. రెండోది, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని తెలిపారు. "విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను తీసుకువచ్చాం. గ్రీన్ స్టీల్ రంగంలో దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐలలో ఒకటైన ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును కేవలం 17 నెలల్లోనే ప్రారంభించగలిగాం. ఈ వేగమే మమ్మల్ని ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా నిలుపుతోంది" అని అన్నారు. ఇక మూడోది, రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' ఉండటమని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని ఆయన స్పష్టం చేశారు.

### ఏఐ, డేటా సెంటర్లే భవిష్యత్తు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని లోకేష్ తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగానే కేవలం 13 నెలల్లోనే గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తీసుకువచ్చాం. పాలసీ రూపకల్పన, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, భూమి గుర్తింపు వంటి అంశాల్లో సమష్టిగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది" అని వివరించారు. డేటా సెంటర్ల ద్వారా కేవలం ఆర్థిక వృద్ధే కాకుండా, పవర్ ఎలక్ట్రానిక్స్, ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా వస్తాయని, తద్వారా ఉద్యోగ కల్పన పెరుగుతుందని అన్నారు.

### డేటా సెంటర్లపై అపోహలు వద్దు

డేటా సెంటర్లపై ప్రజల్లో ఉన్న భయాలను, అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని లోకేష్ అభిప్రాయపడ్డారు. "కొందరు డేటా సెంటర్లు మంచివంటే, మరికొందరు చెడ్డవంటారు. వాస్తవాలను గణాంకాలతో వివరించాలి. ఉదాహరణకు, ప్రతి ఏటా గోదావరి నుంచి దాదాపు 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా కలిసిపోతోంది. మనం నిర్మించాలనుకుంటున్న 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు అవసరమయ్యేది కేవలం ఒక్క టీఎంసీ నీరు మాత్రమే. ఒక గిగావాట్ థర్మల్ పవర్ ప్లాంట్, ఒక గిగావాట్ డేటా సెంటర్ కంటే 7 రెట్లు ఎక్కువ నీటిని వినియోగిస్తుంది. కానీ చర్చంతా డేటా సెంటర్ల గురించే జరుగుతోంది. ఈ విషయాలను యువతకు వివరించి, వారిలో ధైర్యం నింపాలి" అని అన్నారు.

### యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పనే లక్ష్యం

ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు మారతాయే తప్ప, ఉపాధి అవకాశాలు తగ్గవని లోకేష్ భరోసా ఇచ్చారు. "ఉద్యోగాలు వెతుక్కునే యువతను కాకుండా, ఉద్యోగాలు సృష్టించే యువతను తయారు చేయడమే మా లక్ష్యం. అందుకే సీఎం చంద్రబాబు నాకు విద్య, ఐటీ శాఖలను కలిపి అప్పగించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్ వంటి ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా మన పాఠ్య ప్రణాళికను మారుస్తున్నాం" అని వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

### ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

చంద్రబాబు ఒకప్పుడు సైబరాబాద్‌ను నిర్మిస్తే, ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నారని లోకేష్ అన్నారు. "రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సేకరించి, పూర్తిస్థాయి గ్రీన్‌ఫీల్డ్ నగరాన్ని నిర్మిస్తున్నాం. 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నెమ్మదించినా, ఇప్పుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. 2028 నాటికి ప్రభుత్వ కోర్ సిద్ధమై దేశానికి అంకితం చేస్తాం. ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం వంటి సంస్థలు అక్కడ ఉన్నాయి. బిట్స్ పిలానీ తమ క్వాంటం క్యాంపస్‌ను అమరావతిలోనే నిర్మిస్తోంది. ఇది దేశంలోనే ఒక ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి జరుగుతున్న అద్భుత ప్రయత్నం," అని లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే దేశం గెలుస్తుందని, ఆశించిన మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

మొదటిపేజీ తరువాయి – అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు.

### సుపరిపాలన చూసి ఓర్వలేకే కుతంత్రాలు

గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు. ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు.

### విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి

జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

### సంక్షేమంతో పాటు ఉపాధి, అభివృద్ధి

సంక్షేమంతో పాటు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. పీఎం సేతు కింద ఏటా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం. కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించాం. ఎన్నో ఏళ్ల కల అయిన విశాఖ రైల్వే జోన్ కూడా సాకారమైంది" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేసి విశాఖకు నీరందిస్తామని హామీ ఇచ్చారు.

### ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చి నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తెస్తున్నాం. 'సంజీవని' పేరుతో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెడతామని, శ్రీకాకుళం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు.

### దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకే 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నిలుస్తున్న 'బంగారు కుటుంబాల'తో ఆయన మాట్లాడారు. అనంతరం, వేదిక వద్దకు వచ్చిన ఓ దివ్యాంగ అభిమానిని ఆప్యాయంగా పలకరించి, అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. అతనికి ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం

మొదటిపేజీ తరువాయి – ఆర్థిక శక్తిగా, బలమైన వాణిజ్య భాగస్వామిగా భారత్ ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.


### ట్రిలియన్ డాలర్ల వ్యాపారానికి వేదిక

ప్రపంచంలోని అన్ని ప్రధాన వాణిజ్య కూటములతో భారత్ చారిత్రాత్మక ఒప్పందాలను కుదుర్చుకుందని రూవెన్ అజర్ గుర్తుచేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పి, తీవ్రవాద శక్తులను అణచివేయగలిగితే.. భారత్ ద్వారా వచ్చే ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, వస్తు రవాణా వల్ల ఇక్కడి దేశాలన్నీ అద్భుతమైన సంపదను, శ్రేయస్సును అనుభవిస్తాయి. అందుకే ఈ ప్రాంత స్థిరత్వంలో ఢిల్లీ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన పేర్కొన్నారు.

### భారతీయుల్లో ఇజ్రాయెల్‌పై 'క్రేజీ లవ్'

ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన దౌత్య బంధాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ.. భారత్ నుంచి మాత్రం తమకు అచంచలమైన ప్రజా మద్దతు లభిస్తోందని చెప్పారు. "భారత్‌లో ఇజ్రాయెల్ పట్ల ఒక అద్భుతమైన క్రేజీ లవ్ ఉంది. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంత మంది ఫాలోవర్లు నాకు ఒక్క భారతదేశం నుంచే ఉన్నారు" అని నెతన్యాహు సంతోషం వ్యక్తం చేశారు.

# ఇరాన్ రాడార్లు డ్రోన్ కంట్రోల్ వ్యవస్థపై అమెరికా భీకరదాడులు



మొదటిపేజీ తరువాయి – జరిపామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించగా, ఇది తమపై జరిగిన దాడికి ప్రతీకార చర్యేనని ఇరాన్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ జలాల్లో నిఘా పెట్టిన తమ ఎమ్‌క్యూ-1 డ్రోన్‌ను ఇరాన్ కూల్చివేసిందని అమెరికా ఆరోపించింది. దీనికి ప్రతిగా, అమెరికా ఫైటర్ జెట్లు దక్షిణ ఇరాన్‌లోని గోరుక్ ప్రాంతం, క్విష్మ్ ద్వీపంలోని ఇరాన్ రాడార్ వ్యవస్థలు, డ్రోన్ కంట్రోల్ కేంద్రాలపై బాంబుల వర్షం కురిపించినట్లు సెంట్‌కామ్ తెలిపింది. ఈ ఆపరేషన్‌లో ఇరాన్‌కు చెందిన రెండు సూసైడ్ డ్రోన్లను కూడా ధ్వంసం చేశామని, తమ సైనికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించింది. అమెరికా దాడులకు ప్రతీకారంగా, సరిక్ ద్వీపంపై దాడిలో పాల్గొన్న ఒక అమెరికా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని క్షిపణులతో దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) తెలిపింది. మరోవైపు, తమ గగనతలంలోకి ప్రవేశించిన కొన్ని క్షిపణులను గాల్లోనే విజయవంతంగా నాశనం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది. ఈ దాడుల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 2 శాతం పెరిగి 93.05 డాలర్లకు చేరింది. ఇదిలావుండగా, గత దాడుల్లో ధ్వంసమైన భూగర్భ క్షిపణి టన్నెళ్లను ఇరాన్ వేగంగా పునరుద్ధరిస్తోందని 'సీఎన్ఎన్' తన కథనంలో వెల్లడించింది. శాటిలైట్ చిత్రాల ఆధారంగా, దెబ్బతిన్న 69 టన్నెల్ ప్రవేశ మార్గాల్లో ఇప్పటికే 50 మార్గాలను ఇరాన్ తిరిగి వినియోగంలోకి తెచ్చినట్లు పేర్కొంది. ఈ పరిణామాలు గల్ఫ్ రీజియన్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి.

# చాట్‌జీపీటీ, జెమినీ సాయంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు?



మొదటిపేజీ తరువాయి – సాయంతో ప్రమాదకరమైన మాల్‌వేర్‌లను తయారు చేస్తూ తప్పుడు ప్రచారాలతో సైబర్ యుద్ధానికి తెరలేపినట్లు పేర్కొంది. ఆ కథనం ప్రకారం..

### ఫేక్ ప్రొఫైళ్లతో హనీ ట్రాప్

ఇరాన్ సైబర్ ముఠాలు ఏఐ సాంకేతికతతో ఇంటర్నెట్‌లో నకిలీ వ్యక్తులను సృష్టిస్తున్నాయి. ఈ ఫేక్ ప్రొఫైళ్లతో అమెరికా, ఇజ్రాయెల్ రక్షణ రంగ అధికారులతో చాట్ చేస్తూ వారిని నమ్మిస్తున్నాయి. తర్వాత మెల్లగా ప్రమాదకరమైన లింకులను పంపి సిస్టమ్స్‌ను హ్యాక్ చేస్తున్నారు. అంతేకాకుండా ఇజ్రాయెల్ ప్రజలను మోసం చేయడానికి ఏఐ సాయంతో పక్కాగా హిబ్రూ, అరబిక్ భాషల్లో ఫిషింగ్ మెసేజ్‌లు, ఈమెయిళ్లను పంపుతున్నారు. ఈ క్రమంలోనే యూఏఈ కూడా తాము రోజుకు ఐదు లక్షలకు పైగా సైబర్ దాడులను ఎదుర్కొంటున్నామని, అందులో చాట్‌జీపీటీ సాయం ఉన్నట్లు గుర్తించామని ప్రకటించింది.

### ఎఫ్-35 యుద్ధ విమానాలపై కన్ను

ప్రముఖ టెక్ కంపెనీలు ఈ దాడులను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ హ్యాకర్లు కొత్త దారులను వెతుకుతున్నారు. గత ఫిబ్రవరి చివర్లో ఇరాన్‌కు చెందిన 'ఘ్రా42' అనే హ్యాకర్ల ముఠా గూగుల్ జెమినీ ఏఐ మోడల్‌ను వాడుతున్నట్లు గూగుల్ స్వయంగా గుర్తించింది. అమెరికాకు చెందిన అత్యంత శక్తిమంతమైన 'ఖీ-35' యుద్ధ విమానాలకు సంబంధించిన పరిశోధనలు, సమాచారాన్ని సేకరించడానికి వారు ఈ ఏఐని వాడినట్లు తేలింది. దీంతో అలర్ట్ అయిన గూగుల్, యూట్యూబ్ ఆయా ఖాతాలను నిషేధించాయి.

### డ్రోన్లు, క్రూజ్ క్షిపణుల్లోనూ ఏఐ

ఏఐని ఇరాన్ కేవలం కంప్యూటర్ హ్యాకింగ్‌లకే పరిమితం చేయలేదు. రక్షణ రంగంలోనూ దీని వాడకాన్ని భారీగా పెంచేసింది. యుద్ధరంగంలో వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, డ్రోన్ల గైడెన్స్ సిస్టమ్స్, సముద్ర గర్భంలో లక్ష్యాలను ఛేదించే అండర్ వాటర్ సిస్టమ్స్‌లో ఏఐని వాడుతోంది. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తమ క్రూజ్ క్షిపణుల్లో ఏఐ ఆధారిత నావిగేషన్, శత్రువుల రాడార్ల నుంచి తప్పించుకునే ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యాలు ఉన్నాయని ప్రకటించింది. అలాగే పశ్చిమ దేశాల సైనిక పరిశోధనా పత్రాలను వేగంగా అనువదించి చదవడానికి కూడా ఏఐ ట్రాన్స్‌లేషన్ టూల్స్ వాడుతోంది.

### క్లౌడ్ డేటా సెంటర్లపై దాడులు

రాజకీయంగా అమెరికాను దెబ్బతీయడానికి ఏఐ సాయంతో సృష్టించిన నకిలీ వీడియోలను ఇరాన్ నెట్టింట్లో వైరల్ చేస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను అవహేళన చేస్తూ ఇరాన్‌కు మద్దతుగా ఉండేలా ఏఐ వీడియోలను క్రియేట్ చేసిన 'ఎక్స్‌ప్లోజివ్ మీడియా' అనే యూట్యూబ్ ఛానల్‌ను గూగుల్ బ్యాన్ చేసింది. మరోవైపు అమెరికా క్లౌడ్ కంపెనీలు ఇజ్రాయెల్ సైన్యానికి సహకరిస్తున్నాయంటూ ఇరాన్ వాటిని 'దాడి చేయాల్సిన లక్ష్యాలు'గా ప్రకటించింది. ఇందులో భాగంగానే ఏప్రిల్‌లో యూఏఈ, బహ్రెయిన్‌లలో ఉన్న అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కి చెందిన రెండు డేటా సెంటర్లపై డ్రోన్లతో దాడులు చేయడం గమనార్హం.

## కిసాన్ నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీలను స్మరించుకుని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజలకు, గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చాట్ల నరేష్, డిసిసి డెలిగేట్ తమ్మి కపిల్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనికరపు గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి అరుట్ల రమేష్ ,మండల ఉపాధ్యక్షులు జక్క రాజలింగం, సీనియర్ నాయకులు పెనుగొండ హనుమంత్, మేక నరేందర్,పాల గంగాధర్, పుట్టవత్రి పురుషోత్తం, ఆడేపు రవీందర్, భూపి రెడ్డి, చైనీ నగేష్, చిల్వేరి లక్ష్మీనారాయణ,ఎండి అక్బర్, అజయ్, అవధూత సవిన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముప్కాల్ మండల కేంద్రంలో కే జీ బీ వి కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం




**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎం పీ సీ గ్రూప్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తికర విద్యార్థినిలు వారి యొక్క పదవ తరగతి ఫలితాల జాబితా, ఆధార్ కార్డ్, క్యాస్ట్ ,ఇన్కమ్, రేషన్ కార్డ్ జిరాక్స్ లు జతపరిచి రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో కళాశాలలో సంప్రదించి, ఈనెల 8 వ తారీఖు లోపల దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ వినోద తెలియజేశారు.

## కిసాన్ నగర్ గ్రామంలో టీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో టీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు శరత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రహిమొద్దీన్,ప్రసాద్,చిలివేరి స్వామి,చిన్నదాస్,శ్రీనివాస్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ అధికారి బట్టురాజేశ్వర్, మండల విద్యా వనరుల కేంద్రం, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పతాకావిష్కరణ చేశారు. మండలి ఛైర్మన్ పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాల చరిత్రకు న్యాయం జరిగిన రోజు నేడని గుర్తు చేసుకున్నారు. త్యాగాల చరిత్రకు న్యాయం జరిగిన రోజు.అవమానాల అధ్యాయానికి ముగింపు పలికిన రోజు.తెలంగాణ ఆత్మగౌరవ పతాకం సగర్వంగా ఎగిరిన రోజు. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు ఈ రోజే అని తెలియజేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భ దినోత్సవం





**బూర్గంపాడు జూన్ 2 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాస్ :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం " ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల పినపాక నియోజకవర్గం ఇంచార్జి పొడియం నరేందర్ కుమార్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ సెంటర్ లోని రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరులకు జోహార్లు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం మండల ప్రభుత్వ అధికారులు అయినటువంటి తహసీల్దార్ ప్రసాద్ ని , ఎంపీడీఓ జమలారెడ్డి ని ,స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్ ఠాగూర్ ని , పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మేడ ప్రసాద్ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నల్లమోతు సురేష్, తోడేటి సత్యనారాయణ, బాగి వెంకట్రావు, బూపెల్లి నర్సింహారావు, పారుపల్లి శ్రీనివాసరావు, దాసరి సాంబయ్య , రవికుమార్, కొక్కొండ ప్రసాద్, బాసిబోయిన మోహనరావు, బీరెల్లి దుర్గరావు, శనగ పుల్లయ్య, బొర్రా రాఘవులు, ఈశ్వరయ్య, సయ్యద్ అబ్దుల్ అలీ, సయ్యద్ కరీం, గంటా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

## బాల్కొండలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం




**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సట్ల ప్రవీణ్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, బాల్కొండ ప్రజలకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తూ రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ,ఆరోగ్య సేవల విస్తరణ,ఇందిరమ్మ ఇళ్ల పథకం,మహిళా సంఘాల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళా గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అభివృద్ధి,సంక్షేమం, సామాజిక న్యాయంతో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లామన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండవ దఫా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభిస్తున్న శుభ దినంగా ప్రజలందరికీ మరోసారి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల సాయి చరణ్ తేజ,నాయకులు పుప్పాల విద్యా సాగర్, మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్,మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ జావేద్,వార్డు సభ్యులు పిట్ల దయాకర్,మాజీ వార్డు సభ్యులు నల్లూరి హరికృష్ణ,సయ్యద్ రియాజ్ అలీ,మార పురుషోత్తం,పిప్పెర అశోక్,నాయకులు మహమ్మద్ అన్వర్,కుంట సంతోష్ గౌడ్,మేక సతీష్,ధోన్పాల్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ ఉద్యమ అమరులను స్మరించుకుంటూ వారి త్యాగాలకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరుల సేవలను గుర్తుచేసుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గోపరపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి సీలింగ్ ఫ్యాన్లు వితరణ హరిపురం సర్పంచ్ గ్యార వేణి విజయ నాగరాజు యాదవ్ నాలుగు సీలింగ్ ఫ్యాన్లు గౌడ కులస్తులకు అందజేశారు. అలాగే గతంలో 18 వేల విలువగల మట్టి ఇటుకలను అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు అనంతరం సర్పంచ్ విజయ నాగరాజును గౌడ కులస్తులు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ఉప సర్పంచ్ మహేందర్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి,వార్డు సభ్యులు ఆసరి మహేందర్, నూనె పద్మ, గుండేటి రజిత,బొమ్మ ఐలయ్య, గ్రామస్తులు,ముప్పు రాకేష్, తుమ్మల లక్ష్మయ్య, తుమ్మల చంద్రయ్య, గుండేటి కుమార్, ఆసరి అనిల్, తుమ్మల కుమార్, గంధం రవి , తోట ఐలయ్య గౌడ్, కాసారం ఐలయ్య, బిక్షపతి,ముప్పు రాకేష్ , మాటూరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పోటు కృష్ణమూర్తి విగ్రహం ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్



**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ తొలి ఉద్యమకారుడు పోటు కృష్ణమూర్తి విగ్రహాన్ని పాల్వంచలో ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాల్వంచ పట్టణంలో పోటు కృష్ణమూర్తి సతీమణి పోటు లక్ష్మిని అహ్మద్ సన్మానించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోటు కృష్ణమూర్తి పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కేటీపీఎస్ ప్రాంగణంలో ఆంధ్ర పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా "గో బ్యాక్ ఆంధ్రా" అంటూ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన నాయకుడు పోటు కృష్ణమూర్తి అని పేర్కొన్నారు. 1969 లో 14 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపిరి పోసారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై పోటు కృష్ణమూర్తి చేసిన సేవలను ఉద్యమాన్ని స్మరింపజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాల్వంచలో స్థలాన్ని కేటాయించి పోటు కృష్ణమూర్తి విగ్రహ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అహ్మద్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోటు కృష్ణమూర్తి పోషించిన కీలక పాత్రను అధికారికంగా గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, జారే బిక్షం, ఆళ్ల రాఘవ, ఎస్.ఏ. నయుం, రామినాయుడు, ఆసిఫ్,పోటు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ( హెచ్ -142) యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ -142) ఆధ్వర్యంలో మంగళవారం కేటీపీఎస్ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.వి.రామారావు హాజరై ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాల్వంచలో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న జర్నలిస్ట్ చంద్ర నరసింహారావు, ఉద్యమకారుడు మంజూర్ అలీ, ఉద్యమకారిణి సింధు తపస్వీలను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కె.వి.రామారావు మాట్లాడుతూ, తొలి తెలంగాణ ఉద్యమానికి పాల్వంచ గడ్డ శంఖారావం పూరించిందని పేర్కొన్నారు. అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా పాలవంచకు చెందిన అనేకమంది ఉద్యమకారులు చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసచారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, డి వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరుల ఆశయ లక్ష్యసాధన దిశగా అడుగులువేద్దాం

### తెలంగాణ ఫలాలు పేదల దరిచేర్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర-- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ ముత్యాల విశ్వనాథం.

### సిపిఐ పాల్వంచ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం.



**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ అమరుల ఆశయ లక్ష్యసాధన దిశగా అడుగులువేద్దాంని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ వద్ద తొలుత ముత్యాల విశ్వనాథం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం అరుణ పతాకాన్ని పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో 10 ఏండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఉద్యమ ఫలాలు అందలేదని, నేటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఫలాలు పేదల దరిచేర్చేందుకు కృషి చేయాలని కోరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకులు అప్పుల రాష్ట్రంగా మార్చివేసి, ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలతో రూ.6లక్షల కోట్ల అప్పులను తెలంగాణ రాష్ట్ర పౌరుల మెడకు చుట్టినా పాలకులను గద్దె దించిన చరిత్ర రాష్ట్ర ప్రజలకు ఉందని తలిపారు. అమరవీరుల కలలను సాకారం చేయటం కోసం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాద్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు వీ పద్మజ ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు, శానగరపు శ్రీనివాసరావు, చెన్నయ్య, ముత్యాల కిరణ్, గౌతమి కృష్ణ, వల్లపు యాకయ్య, ఆలపాటి ప్రసాద్, రామాచారి, సత్యనారాయణ, లావుడ్య చందూలాల్, చిల్ల కృష్ణ, ఆదినారాయణ, అల్లి వెంకటేశ్వర్లు, రామారావు, సంజీవరావు, వెంకటేశ్వర్లు, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ సొసైటీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ..



### సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు

**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ సొసైటీ కార్యాలయం ఎదుట పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సే ధ్యేయంగా పాలనా సాగిస్తున్నదన్నారు. 2 లక్షల రూపాయల రైతు రుణ మాఫీ, రైతు భరోసా క్రింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం, 5 లక్షల రూపాయల రైతు భీమా వంటి పథకాలు చేపట్టిందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన రెడ్డి, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సొసైటీ సీఈఓ జి లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జీవిరత్నం):** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ కళాశాల జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో చాలా ముఖ్యమైన భూమిక పోషిస్తూ అనేక అవార్డులను సాధిస్తూ ఉన్నదని రాష్ట్ర పర్యావరణ అవార్డును, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను కళాశాల సాధించిందని ఎంతోమంది తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతి ఒక్కరూ కష్టపడి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకొని వెళ్లాలని, విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించి ప్రతిభతో జీవితంలో రాణించాలని కోరారు.తెలంగాణ సమాజానికి తమకు చేతనైన విధంగా సేవా కార్యక్రమాలను చేస్తూ, కష్టపడి చదవాలని, కళాశాల పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేయాలని, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులను తీసుకొని రావాలని కోరారు ఈ నూతన విద్యా సంవత్సరం 2026 -27 లో కళాశాలలో డిగ్రీ చదువు తర్వాత వెంటనే ఉద్యోగాలు పొందే విధంగా నూతనంగా ఏఈడిపి కోర్సులను ప్రవేశపెడుతున్నామని కావున ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులందరూ మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ పాల్వంచలో చేరాలని కోరారు. కళాశాల యన్ సి సి విద్యార్థులకుఉత్తమ కేడెట్స్ గా అవార్డులు... సత్తుపల్లి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మే నెల 21వ తేదీ నుండి 30వ తేదీవరకు జరిగిన I టి బి యన్ -- యన్ సి సి, ఖమ్మం వారు నిర్వహించిన కంబైన్డ్ ఏన్యూవల్ ట్రైనింగ్ క్యాంప్ --1 (టి యస్ సి సెలెక్షన్స్ ) లో మొత్తం 25మంది యన్ సి సి క్యాడెట్స్ పాల్గొనగా, ఉత్తమ యన్ సి సి క్యాడెట్స్ గా ధరావత్ నరేందర్ నాయక్, ఈ లినేష్, కే అరుణ్ కుమార్, వి శివ చరణ్, కే అఖిల్, పి సాయి వర్ధన్ బాబు, పి బిందుప్రియ, ఎం స్వాతి, డి లావణ్య, ఎం విగ్నేశ్వరి, ఎం రుచిత, జి వెన్నెల అవార్డులు, సర్టిఫికెట్స్ అందుకొనడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్ నాన్-టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి, డాక్టర్ టి అరుణకుమారి, దేవసాని రమేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పొట్లపువ్వు శ్రీనివాసరావు, డాక్టర్ యన్ శ్రీదేవి, జి ధర్మారావు, దారబోయిన రాజ్ కుమార్, బుద్దె రమేష్ కళాశాల నాన్ టీచింగ్ స్టాఫ్ శివ నారాయణ సింగ్, కమలాకర్, మధు, నిమ్మి శ్రావణ్, నాగేంద్రబాబు, బాలా, వేణు, పార్వతి, రమణమ్మ, రాందాస్, ఎన్సిసి క్యాడెట్స్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని తేది:- 02.06.2026 మంగళవారం జైపూర్ మండలంలోని (20) గ్రామపంచాయతీలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల త్యాగాలను జ్ఞాపకం చేసుకొని, వారికి నివాళులు అర్పించడం జరిగింది. తర్వాత పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్స్ అందజేస్తూ, అందరు పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాలను కాపాడుకొనుటకు పని చేసే సమయంలో ఈ కిట్లను ఉపయోగించుకోవాలని వారికి సూచించడం జరిగింది. మరియు వారిని శాలువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఇటి కార్యక్రమంను మేళతాలాలతో ఒక పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ మరియు



వార్డు సభ్యులను సెగ్రిగేషన్ షెడ్ కు తీసుకుని వెళ్లి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ పై అవగాహన కలిగించి, సుప్రీంకోర్టు యొక్క ఉత్తర్వులను వారికి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో జి.సత్యనారాయణ , ఎంపీఓ శ్రీపతి బాపు రావు , ఏఈ హౌసింగ్ కాంక్ష , మరియు అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు,



పంచాయతీ కార్యదర్శులు మరియు మండల నాయకులు చల్లా విశ్వంభర్ రెడ్డి , రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, చందుపట్ల పాపి రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మార్త మారుతి మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు హాజరైనారు.

# మూడు దశాబ్దాల సేవకు చిన్నయేసు గుర్తించి తెలంగాణ తల్లి అవార్డు యోగా గురువు బి.యస్.నారాయణ రెడ్డికి ఘన సత్కారం



**ఖమ్మం మంగళవారం జూన్ 02: పోరు తెలంగాణ ప్రతినిధి దుర్గ భవాని :** ఖమ్మం జిల్లా తల్లాడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా తల్లాడ మండలం తల్లాడ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గత మూడు దశాబ్దాలుగా యోగా,ఆధ్యాత్మికత, సామాజిక సేవా రంగాలలో విశేష సేవలు అందిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్.నారాయణ రెడ్డి ని కార్యనిర్వాహకులు చిన్నయేసు ద్వారా న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ డా.శివలీల రెడ్డి గుర్తించి "తెలంగాణ తల్లి అవార్డు -- 2026" తో ఘనంగా సత్కరించారు.హ్యూమన్ రైట్స్ సంస్థతో పాటు, ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు ఈ అవార్డును అందజేసి ఆయన సేవలను కొనియాడారు.యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో, సమాజంలో మానవతా విలువలను విస్తరించడంలో బి.యస్.నారాయణ రెడ్డి సేవలు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు అభినందించారు.అవార్డు స్వీకరించిన అనంతరం బి.యస్. నారాయణ రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తెలంగాణ తల్లి అవార్డుతో సత్కరించిన హ్యూమన్ రైట్స్ సంస్థకు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా యోగా, ఆధ్యాత్మికత, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడిది వెంకటేశ్వరరావు, తిరువూరు రాధమ్మ,బొద్దేటి దాస్,టి.చిన్నయేసు, పి.రుక్మిణి దేవి,ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య అశోక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవను సాధనగా,యోగాను జీవన మార్గంగా భావిస్తూ సమాజానికి అంకితభావంతో సేవలందిస్తున్న బి.యస్.నారాయణ రెడ్డికి తెలంగాణ తల్లి అవార్డు లభించడం ఆయన సేవా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.సీనియర్ పాత్రికేయులు విజయ సంకల్పం ప్రసాద్, నీలాజ్యోతి, దుర్గాభవాని, డా.శివలీల రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఘనంగాతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఎగుర వేసిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.

**పోరు తెలంగాణ నెక్కొండ జూన్ 2 :** ఈరోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకుని నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు, సబ్బులు, కొబ్బరి నూనె ,చేతి గ్లౌజులు , గుర్తింపు కోటు లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి దెయ్యాల సదానందశీ, వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్య రవి, కందిక ఉమా వెంకన్న, యా శ్రావణి వినీత్, మౌటం మౌనిక, కృష్ణంరాజు, మహమ్మద్



అమీర్, చల్లా విష్ణు, రావుల మధుకర్ రెడ్డి, దేవన బోయిన విజేందర్ యాదవ్, రామారపు శిరీష రాము, కక్కర్ల విజయ ఐలయ్య, ముద్రబోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి శ్రీకాంత్, పంచాయితీ సిబ్బంది ప్రసాద్ శ్రీలత రాధిక తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడియా తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు కొణిజేటి బిక్షపతి, ఆవుల శ్రీనివాస్, డిసిసి సభ్యులు నేతుల సారంగపాణి యాదవ్, దూదిమెట్ల రాజు, మార్కెట్ డైరెక్టర్లు బొమ్మరబోయిన రమేష్ యాదవ్ రావుల మహిపాల్ రెడ్డి, ఎండి ఖలీల్, కున్సోట్ నైజాం, తాళ్లూరి నరసింహ స్వామి, దొడ్డ విజయ్,కాంగ్రెస్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, ఎండి.అన్వర్, చల్ల పాపిరెడ్డి, ఎస్కే షబ్బీర్, తాళ్లపల్లి భాస్కర్, గరికపాటి కృష్ణారావు, కొత్తకొండ గణేష్, వనం ఏకాంతం,పొట్లపల్లి వీరస్వామి, చల్లా కిషన్ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రజల ఆరాధ్య దైవం సోనియా గాంధీ



## డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జీవిరత్నం):** తెలంగాణా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ, ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించి, ఇచ్చిన అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, యూ పీ ఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ యావత్ తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పాల్వంచ అయ్యప్పనగర్ లోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం లో కొత్వాల జాతీయపతాకాన్ని ఎగురవేశారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రాంతం నుండి నష్టం జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మకు తెలంగాణా ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమతల్లి గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, కిన్నెరసాని ఉప సర్పంచ్




ఇంద్రజ, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, దంతేబోయిన నరేష్, సీరపు సుగుణ, మాలంపాటి భవిత, నూకల సరిత, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, వాసుమల్ల సుందర్ రావు, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీనివాసరావు, వాళపల్లి రాంబాబు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, లక్ష్మణ్, షేక్ బాషా, కటుకూరి శేఖర్, బూసి శ్రీను, విక్రమ్, మల్లికార్జున్, శంకర్, బాబూ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల లో 12 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో అనిల్ రెడ్డి , తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ ధీరజ్ కుమార్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య అధికారి శభాష్ ఖాన్, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంపై భాస్కర్, జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ అమరేందర్. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ ఎస్సారెస్పీ కార్యాలయం ముందు ఏ ఈ రాజేంద్రప్రసాద్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పద్మ, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఎస్ ఓ జ్యోతి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతం, జూనియర్ అసిస్టెంట్ అనిల్, ఎస్సారెస్పీ రవితేజ, ఏ ఎన్ ఎం లు, ఆశ వర్కర్లు, మండలంలోని 22 గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బూర కనకయ్య సంస్మరణ సభ



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల నివాసి నేత్రదాత బూర కనకయ్య సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ మేరుగు సారంగం ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండం సమ్మయ్య, పాల్గొన్నారు.

# భీమారం గ్రామపంచాయతీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** భీమారం గ్రామ పంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జాతీయ పతక ఆవిష్కరణ చేయడం జరిగింది దీనిలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు సబ్బులు మరియు నూనెలు బహుకరించడం జరిగింది. వరల్డ్ ఎన్విరాన్మెంట్ స్వచ్ఛ గావ్ స్వచ్ఛ జల వాయు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చెత్తచెదారం వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నినాదాలు చేస్తూ గ్రామపంచాయతీ నుండి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్ ,ఉప సర్పంచ్ కోలా సత్తమ్మ మరియు వార్డు సభ్యులు,ఎంపీడీవో మధుసూదన్ ,ఎంపీ ఓ సతీష్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి మల్లేష్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్ ఉష్కమల్ల శ్రీనివాస్ ,మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ

## కొత్తపల్లి సర్పంచ్ దుర్గం తిరుపతి.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుర్గం తిరుపతి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అమరవీరుల అద్వితీయ త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గం జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి వసుంధర, అంగన్వాడీ టీచర్ అరిఫా, వార్డు సభ్యులు కలగూర రమేష్, లింగాల సంపత్, దుర్గం సూరమ్మ, నాయకులు ఆకుదారి శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు వరం

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు.



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** భీమారం గ్రామపంచాయతీలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు భీమారం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు, మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోడేటి రవి ప్రారంభించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి భీమారం లో పేదలకు 143 ఇండ్లను మంజూరు చేయగా వాటిలో 14 ఇండ్ల గృహప్రవేశం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భీమారం గ్రామానికి 143 ఇండ్ల ను కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రెండవ విడుదల 150 ఇళ్లను కేటాయించాలని మంత్రిని కోరుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోడేటి రవి ఉపాధ్యక్షులు అశోక్ సత్తిరెడ్డి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రాజ్ కుమార్ ఉపసర్పంచ్ సెక్రెటరీ మల్లేష్ ఏబీఎన్ మేడం వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్..
# అభివృద్ధి చేస్తున్నది కూడా కాంగ్రెస్

టి.పి.సి.సి సభ్యులు జే.బీ శౌరిలి



**కొత్తగూడెం ఆర్సి,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఘనంగా ఆవిష్కరించిన టీ.పీ.సీ.సీ సభ్యులు జేబీ శౌరి. ఈ సందర్భంగా జే.బీ శౌరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించి, పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఆరిఫ్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేష్, కే.నరసింహారావు, ఏలేటి వెంకటేశ్వర్లు, హరి సింగ్, పల్లి వేణు,నిరంజన్ రెడ్డి, చుంచుపల్లి మండల అధ్యక్షులు పెగడ బిక్షపతి,ఎన్ ఎస్ యూ ఐనాయకులు బానోత్ శ్రీధర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో ఘనంగా
# 13 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం





**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. చెన్నూరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో జడ్జి రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చెన్నూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్, తాసిల్దార్, మున్సిపల్, మండల కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం స్కూల్ పిల్లలకు పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వివిధ పార్టీ కార్యాలయాల వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది కలిసి పోరాడి, ఉద్యమాలు చేసి, ప్రాణ త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూలమని గుర్తు చేసుకున్నారు.

# ధర్మారం గ్రామపంచాయతీలో
# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధర్మారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో జాతీయ పతాకాన్ని సర్పంచ్ దాసరి మణిదీపక్ ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది అని అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం మరింత కృషి చేస్తూ తెలంగాణ ప్రగతిలో భాగస్వాములమవుదాం. అని పిలుపునిచ్చారు.

# కెసిఆర్ పోరాట ఫలితమే తెలంగాణ

బి ఆర్ ఎస్ నాయకులు కలగూర రాజ్ కుమార్



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తేది 02:06:2026 న భీమారం మండల కేంద్రం లో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కలగూర రాజకుమార్ తెలంగాణ తల్లి ఫోటోకు దండ వేసి జాతీయపతాక ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా అమరవీరుల కి నివాళులు అర్పిస్తూ కెసిఆర్ ఉద్యమ గొప్పతనం ని వివరించడం జరిగింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పోరాటం తో తెలంగాణ సాధించామని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టి సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు నాయకులు సోషల్ మీడియా నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మండల ప్రజలకు రాజకుమార్ ప్రకజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న కాలంలో తెలంగాణ పక్షాన కొట్లాడే బిఆర్ఎస్ పార్టీకి మద్దతు గా నిలవాలని కోరడం జరిగింది

# మహేశ్వరం మండలం సర్పంచుల
# పోరం అధ్యక్షుడిగా నేనావత్ రాజు నాయక్..



**మహేశ్వరం, జూన్ 2, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఉప్పుగడ్డ తండా గ్రామ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో రాజు నాయక్ ను మెజారిటీ సర్పంచులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వినోద్ పడమటి తండా సర్పంచ్, ప్రధాన కార్యదర్శిగా మాదరమోని మల్లేష్ సుభాన్ పూర్, ధార నరసింహ గొల్లూరు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన నేనావత్ రాజు నాయక్ మాట్లాడుతూ.. మండలంలో ఉన్న సర్పంచు ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కరిస్తానని తెలిపారు. సర్పంచుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వట్టేల పుష్పమ్మ మల్లేష్ యాదవ్, వర్త్య రాజు నాయక్, మునావత్ దేవేందర్ నాయక్, బుగ్గని యాదమ్మ యాదయ్య, అరుణ గోపాల్ నాయక్, గొల్లూరు రాజు, చేపంగి ప్రవీణ్, ధార నరసింహ, జైతారం జగన్మోహన్ రెడ్డి, నెనావత్ రవి నాయక్, ఆండాలుకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# కేటీపీస్- 5, 6 దశలలో 13 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** కేటీపీస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ యం ప్రభాకర రావు ఆధ్వర్యంలో.... కేటీపీస్ 6 దశ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు 13 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ యం ప్రభాకర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల పాటు మన నాయకులు, తెలంగాణ ప్రజలు ఎన్నో పోరాటాలు చేసి, ఎందరో ప్రాణ త్యాగం చేయటం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగిందని తదనంతరం తెలంగాణ రాష్ట్రం చాలా అభివృద్ధి చెందిందని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ సంస్థ కూడా పాలుపంచుకోవడం గర్వంగా ఉందని, 24 గంటల నిరంతర విద్యుత్తు ఇవ్వడం మన విద్యుత్ సంస్థ యొక్క గొప్పతనం అని పేర్కొనడం జరిగింది. అలాగే కేటీపీఎస్ 5, 6 దశలలో ప్లాంట్లు నిరంతరం, అంతరాయం లేకుండా నడవడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని కూడా అభినందించడం జరిగినది. ఇకముందు కూడా ఎక్కువ పీఎల్ఎఫ్ రావడం కోసం ప్రతి ఒక్కరూ ఇంజనీర్లు ఉద్యోగులు ఆర్టిషన్లు ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని పేర్కొన్నారు. ఇది ఎందరో వీరుల త్యాగ ఫలితమని కొనియాడారు. ఆ అమరుల త్యాగం వృధా పోకుండా మనమందరం కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో అలాగే రాష్ట్ర అభివృద్ధిలో అలాగే దేశ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే గాక సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి మన వంతు సాయం అందించాలని, అదే మనం ఆ త్యాగధనులకు ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు కె టీ పీఎస్ 5,6 దశలలోని పలు విభాగాల అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిసన్ ల పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లు బి శివరాం రెడ్డి, సత్యనారాయణ, జీవీ ధర్మారావు, పీ కృష్ణ, మోక్షవీర్, డిప్యూటీ సీ సీ ఏ పీ రామారావు, ఎస్పీఎఫ్ ఆర్ ఐ డీ కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ రాజా సురేంద్ర చారి ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ 12 ఏళ్ల సువర్ణ పాలనను గడపగడపకూ చేర్చాలి

బూత్ స్థాయి నుంచే కమల దళం కదం తొక్కాలి.

మహాజన సంపర్కంతోనే పార్టీ బలోపేతం.

బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు.



**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో కందరబోయిన నాగకృష్ణ,జూన్ 02 :** భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గత 12 సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, సాధించిన చారిత్రాత్మక విజయాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రజలకు సవివరంగా తెలియజేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి శ్రీ దేవకి వాసుదేవరావు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో దేవకి వాసుదేవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాయకులు కేవలం వేదికలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి, ప్రజలతో మమేకం కావాలని కోరారు. రాబోయే రాజకీయ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బూత్ స్థాయిలో పార్టీని అజేయ శక్తిగా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనా వైభవాన్ని దేవకి వాసుదేవరావు కూలంకషంగా వివరించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం, కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశ సమగ్రతను మోడీ ప్రభుత్వం కాపాడిన తీరును ప్రజలకు గర్వంగా వివరించాలన్నారు. పేద ప్రజల కష్టాలను తీర్చిన ఉజ్వల యోజన, జన్ ధన్ ఖాతాలు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఆర్థిక సాయం, పీఎం ఆవాస్ యోజన లాంటి పథకాల విశిష్టతను వివరించారు. వీటితో పాటుగా దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, వందే భారత్ రైళ్లు, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ ఉత్పత్తి పెంపు వంటి మౌలిక సదుపాయాల విప్లవాన్ని సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని ఆయన ఉద్బోధించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని కార్యకర్తలు నేరుగా కలుసుకుని, వారిలో పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని వాసుదేవరావు సూచించారు. పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేయడానికి ప్రతి పోలింగ్ బూత్‌కు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించే క్రియాశీలక కమిటీలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితాలోని ప్రతి పేజీకి ఒక బాధ్యుడిని నియమించి, ఆ ఓటర్లతో నిరంతరం సంబంధాలు నెరపడంతో పాటు, యువతను, కొత్త ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని మోడీ ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికీ, ప్రతి మొబైల్ స్క్రీన్ పైకి చేర్చాలని కోరారు. పదవులు ఆశించకుండా, దేశ నిర్మాణమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని, క్షేత్ర స్థాయి కార్యకర్తల అంకితభావమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన ఉద్ఘాటించారు. పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అత్యున్నత క్రమశిక్షణతో, సమన్వయంతో పని చేసి రాబోయే ఎన్నికల రణరంగానికి ఇప్పటి నుంచే సమరశంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు చిలుకూరు రమేష్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ నాయక్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షులు వేరెల్లి రాజేష్, నకరికంటి వీరభద్రం, వీరంరాజు తదితరులు పాల్గొన్నారు.

# మడక లో ఘనంగా
# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఓదెల మండలం మడక గ్రామంలో ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచి సంబరాలు చేశారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణను దేశంలోనే ఒక నెంబర్ వన్ గా రాజ్యాంగ తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని అన్నారు రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి గెలిచి తెలంగాణ ప్రజలకు సేవచేస్తారని,రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గొర్ల కుమార్, నాయకులు నోముల ఇంద్రారెడ్డి,లింగమూర్తి,సంపత్, కమల్,నరేష్,పాకాల సత్యనారాయణ రెడ్డి,రాజమోగిలి,వన్నరెడ్డి,రమేష్,సురేష్,వెంకటేష్,ఐలయ్య,రవి,రాజేంద్ర మహేష్,తదితరులు పాల్గొన్నారులి

# తెలంగాణ రాష్ట్ర 12వ
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, భారతీయ జనతా పార్టీ భారతీ నగర్ డివిజన్ సభ్యులు కలిసి జాతీయ జెండాను ఎగరవే వేసి రాష్ట్ర సాధన కోసం అమరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర సాధనలో భారతీయ జనతా పార్టీ మద్దతును మరియు తెలంగాణ ప్రజలు చిన్నమ్మగా పిలుచుకునే శ్రీ సుష్మా స్వరాజ్ ని గుర్తు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో భారతినగర్ డివిజన్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, నంద రెడ్డి, భారతి నగర్ డివిజన్ అధ్యక్షురాలు రజిని,రాఘవేందర్ రెడ్డి, రాజేశ్వరి,లక్ష్మణ్ గౌడ్, కనకరాజు, రాములు, ఎల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి ,శ్రీను, నాగేశ్వరరావు, శైలజ, కనకరాజు, లక్ష్మి, శరత్ కుమార్, స్వప్న సింగ్, అలివేలు మరియు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువన సుందర్ రెడ్డిని
# సన్మానించిన మిత్ర బృందం..



**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,జూన్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులుగా నియమితులైన గంగిరెడ్డి భువన్ సుందర్ రెడీ ని ఆయన నివాసంలో మంగళవారం సాయంత్రం మిత్రుల సమక్షంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచారు. భవిష్యత్ లో మరిన్ని పదవులు అలంకరించి పార్టీకి, పాల్వంచకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విజన్ 24 మిత్ర బృందం సాధం రామక్రృష్ణ,ఫారెస్ట్ శంకరన్న,చింతలచెరువు గోవిందరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంధం యాదగిరి, బొసెట్టి సాంబయ్య, జూపూడి ప్రభాకర్ రావు, జొన్నలగడ్డ పాల్ రాజ్, శనగ రామచందర్ రావు, తోట శ్రీనివాసరావు,ధర్మసోత్ ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాంపూర్ గ్రామపంచాయతీ లో
# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** భీమారం మండలం దాంపూర్ గ్రామపంచాయతీ లో గ్రామ సర్పంచ్ చేగొండ కొమరయ్య అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమం అనంతరం మల్టీపర్పస్ వర్కర్లను శాలువాతో సత్కరించారు.వారికి మెడికల్ కిట్ అందజేశారు. తర్వాత సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధత మీద ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని తడి పొడి చెత్త వేరుగా చేసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొని రిబ్బన్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ ఎంపీ ఓ సతీష్ రెడ్డి హౌసింగ్ ఏఈ రుచిత పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం


జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు పోడేటి రవి.





భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోడేటి రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితం ఈ తెలంగాణ అని అన్నారు. మన రాష్ట్ర అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఉష్కమల్ల పున్నం చంద్, జర్పుల రాజ్ కుమార్ నాయక్, ఉష్కమల్ల శ్రీను,కోల కిష్టయ్య, బోయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్త సత్తి రెడ్డి, అన్నమల్ల అశోక్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్ రావు కి అడ్వాన్స్
# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పృథ్వీరాజ్



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం జూన్ 2 :** జనహృదయ నాయకుడు, తెలంగాణ మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు శ్రీ హరీశ్ రావు జన్మదిన సందర్భంగా, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ నాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రైతాంగ శ్రేయస్సు కోసం విశేష కృషి చేసిన హరీశ్ రావు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం ఆయనదని కొనియాడారు.తెలంగాణ ప్రజల ఆశీస్సులతో హరీశ్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు పొందాలని, భవిష్యత్తులోనూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

